నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
శుక్రవారం | జనవరి 10, 2025 | www.navatelangana.com

జాతీయ స్థాయి సైన్స్ పోటీలకు జిల్లా విద్యార్థులు

నవతెలంగాణ-మంచిర్యాల

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పాఠశాలలో జనవరి 7 నుండి 9 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఇన్‌స్పైర్ ప్రదర్శన పోటీలలో అన్నారం పాఠశాలకు చెందిన శ్రవణ్‌కుమార్, ఓరియంట్ పాఠశాలకు చెందిన సాయిషోబీత్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా సైన్స్ అధికారి మధుబాబు తెలిపారు. వీరికి మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ ప్రశంసా పత్రాలు అందించారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను డీఈఓ ఎస్.యాదయ్య అభినందించారు.



పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పనిచేయాలి

నవతెలంగాణ-జైపూర్

ప్రజా శ్రేయస్సు కోరి పార్టీ ప్రతిష్టతకు కలిసికట్టుగా పని చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సూచించారు. చెన్నూరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా గురువారం మండల కేంద్రంలో నాయకులతో మాట్లాడారు. ప్రభుత్వ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కాంగ్రెస్ నాయకుడు ఎంపీ వంశీకృష్ణను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంతెన లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ అంబల్ల సంపత్‌రెడ్డి, నాయకులు శీలం వెంకటేశం, అంబాల రవి, చినూరు మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉపాధికి భరోసా..!

- ప్రాధాన్యక్రమంలో పనుల చేపట్టాలని నిర్ణయం
- మార్చి చివరి వరకు పూర్తిచేసేలా కార్యాచరణ
- తొలిసారి పొలాలకు దారుల నిర్మాణంతో ప్రయోజనం
- 2025-26 వార్షిక ప్రణాళిక రూపొందించిన అధికారులు

ప్రభుత్వం ఉపాధిహామీ కింద చేపట్టనున్న పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. తొలుత శాశ్వత ప్రతిపాదికన ఉండే..ప్రజా ప్రయోజన పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలుత చేపట్టాల్సిన పనులకు సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేసింది. ఈ ఏడాది 2025-26కి సంబంధించి రూ.300కోట్లతో సుమారు 3వేలకు పైగా పనులతో వార్షిక ప్రణాళిక రూపొందించగా.. ఇందులో తొలి ప్రాధాన్యంగా వివిధ రకాలను పనులను పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేసింది. దీంతో అధికారులు ఆయా పనులకు సంబంధించి మంజూరు తీసుకున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం తొలిసారి పంట పొలాలకు దారులను నిర్మించాలని సంకల్పించడంతో వీటికి ఉపాధిహామీలో అధిక ప్రాధాన్యమిచ్చారు. ఆదిలాబాద్ జిల్లాలో తొలి విడతలో నియోజకవర్గానికి 20కిలోమీటర్ల వీటిని నిర్మించనున్నారు. దీంతో ఇన్నాండ్లు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడిన రైతులకు ప్రయోజనం కలగనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో ఈ ఏడాది చేపట్టాల్సిన ఉపాధిహామీ పనులను అధికార యంత్రాంగం ప్రారంభించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొన్ని ముఖ్యమైన పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తిచేయాలని నిర్ణయించింది. ఇప్పటికే మండలాల వారీగా చేపట్టాల్సిన పనులను మంజూరుచేసింది. మహిళా శక్తి, ఉపాధిభరోసా కింద పశువుల పాకలు, వర్మీకంపోస్టు, నాడెపు గుంతలు, ఫౌల్ట్రి షెడ్లు, పొలాలను చదును చేయడం, నీటి సంరక్షణ గుంతల పనులు చేపట్టనున్నారు. వీటితో పాటు నీటి నిల్వ కోసం వివిధ వాగులపై 88 చెక్‌డ్యాంలను నిర్మించనున్నారు. బోర్‌వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్లు, ఓపెన్ వెల్స్, ఇంకుడుగుంతలు తదితర వాటిని చేపట్టానున్నారు. ఇలా 2465పనులకు గాను 1841 పనులకు మంజూరు తీసుకున్నారు. ఈ పనులను రానున్న మార్చి నెలాఖరులోగా పూర్తిచేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం వీటిపై ప్రత్యేక దృష్టిసారిస్తోంది. వీటితో పాటు రూ.17.41కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలను సైతం నిర్మించనున్నారు. ఇందుకు రూ.5.10కోట్లు వెచ్చించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

పొలం బాటకు అధిక ప్రాధాన్యం..!

ఈ ఏడాది ఉపాధిహామీ వార్షిక ప్రణాళికలో భాగంగా తొలిసారి పొలం బాటలకు అధిక ప్రాధాన్యత అంశంగా తీసుకున్నారు. ముఖ్యంగా ఆయా గ్రామాల్లో అవసరమైన పనులు, అధికంగా డిమాండ్ ఉన్న వాటికి ప్రాధాన్యమిచ్చారు. ముఖ్యంగా పొలాలను దారులను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో వీటికి ఉపాధిహామీలో అధిక ప్రాధాన్యమిచ్చారు. తొలి విడతలో జిల్లాలో 80 కిలోమీటర్ల మేర వీటిని చేపట్టనున్నారు.ఇందుకు రూ.38కోట్లను వెచ్చించనున్నారు. వీటి నిర్మాణం చేపట్టడం ద్వారా రైతులు పొలాలకు ఎరువులు, విత్తనాలు, పంట ఉత్పత్తులు తీసుకురావడానికి సులువైన మార్గం లభిస్తుంది. లేదంటే ప్రతి వర్షాకాలంలో దారులు లేక బురదలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు దిగబడటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలినడకన వెళ్లేవారు సైతం బురదలో ఇబ్బందులు పడుతూ వెళ్తున్నారు. తాజాగా ప్రభుత్వ నిర్ణయంతో పొలానికి వెళ్లేందుకు ఇబ్బందులు తప్పనున్నాయి. కానీ జిల్లావ్యాప్తంగా అనేక చోట్ల ఈ సమస్య ఉండగా.. పనుల సంఖ్యతో పాటు నిధులు సైతం పెంచితే మరిన్ని అధికంగా మంజూరుచేస్తే మరింత ప్రయోజనం కలుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



గడువులోపు పూర్తిచేసేలా చర్యలు : రాథోడ్ రవీందర్, డీఆర్‌డీఓ, ఆదిలాబాద్

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధిహామీలో చేపడుతున్న పనులను నిర్దేశిత గడువులోపు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ఆయా పనులకు సంబంధించి చేపట్టాల్సిన కార్యాచరణ రూపొందించాం. గ్రామాల్లో డిమాండ్, అవసరాలు కలిగిన పనులకే అధిక ప్రాధాన్యమిచ్చాం. కూలీలందరికీ పని కల్పించడంతో పాటు లక్ష్యం మేరకు పనిదినాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.



ట్రస్మా రాష్ట్ర జాయింట్ ట్రెజరర్‌గా ఎన్నికైన రాపోలుకు సన్మానం



నవతెలంగాణ-మందమర్రి

ట్రస్మా రాష్ట్ర జాయింట్ ట్రెజరర్‌గా ఎన్నికైన రాపోలు విష్ణువర్ధన్‌రావును గురువారం లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో ఘనంగా సన్మానించారు. ట్రస్మా స్టేట్ అడ్వైజర్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరి శేఖర్‌రావు మాట్లాడుతూ ఆరు నెలలుగా ట్రస్మా రాష్ట్ర స్థాయిలో నెలకొన్న అనేక సమస్యలను చక్కదిద్దడంలో రాపోలు విష్ణువర్ధన్‌రావు కీలకపాత్ర పోషించారని కొనియాడారు. మంచిర్యాల పట్టణ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా, జిల్లా అధ్యక్షులుగా అనేక ఉన్నత పదవులను అధిరోహించి, కరస్పాండెంట్‌లందరికీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు. రాపోలు విష్ణువర్ధన్‌రావు మాట్లాడుతూ తనకు పదవులు ముఖ్యం కాదని, విద్యాసంస్థల ఎదుగుదల, కరస్పాండెంట్లకు సేవ చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర్ల సిద్ధయ్య, డాక్టర్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, ట్రెజరర్ ఉదారి చంద్రమోహన్, సభ్యులు పోలు శ్రీనివాస్, రాంవేణు పాల్గొన్నారు.

జిల్లాలో హెచ్‌ఎంటీవీ వైరస్ వ్యాప్తి లేదు

నవతెలంగాణ-మంచిర్యాల

హెచ్‌ఎంటీవీ వైరస్ వ్యాప్తి జిల్లాలో లేదని, జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. గురువారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వైరస్ సోకిన వారిలో సాధారణ దగ్గు, జ్వరంతో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటాయన్నారు. పిల్లలు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు వైరస్ బారిన పడే అవకాశముందన్నారు. తరచు చేతులు శుభ్రం చేసుకొని బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు తప్పని సరిగా ఉపయోగించాలని సూచించారు. ప్రజలు వైరస్ బారిన పడకుండా తగిన సూచనలు అందిస్తున్నామని, ఎవరైన వైరస్ బారిన పడితే చికిత్స అందించేందుకు సరిపడా బెడ్లు, ముందస్తు సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించేందుకు 108 అంబులెన్సులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుమన్, మీడియా అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు కీలకం



నవతెలంగాణ-సారంగాపూర్

ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికలు కీలకమని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది అన్నారు. గురువారం మండలంలోని మార్కెట్ కార్యాలయంలో నవతెలంగాణ 2025 నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కర్షక కార్మిక పీడిత ప్రజల సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారంలో నవతెలంగాణ అలుపెరగని పోరాటం చేస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హైమద్, రమణ యాదవ్, పత్రిక రిపోర్టర్ లక్ష్మీనారాయణ, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ కే-7 గని ఫిట్ కార్యదర్శిగా మోతె ఓదెలు

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్(బిఎంఎస్) శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే7 గని ఫిట్ కార్యదర్శిగా మోతె ఓదెలు, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శిగా కుంట రాజును ఎన్నుకున్నారు. గురువారం ఫిట్ కమిటీని శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్‌రెడ్డి, ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్ కార్మికుల సమక్షంలో ఎన్నుకున్నారు. కోశాధికారిగా చవాన్ కరందాస్, ఏ రిలే ఇన్‌చార్జి, మెట్ట నాగరాజు, బి రిలే ఇన్‌చార్జి ఎలిగేటి వెంకటేష్, సీ రిలే ఇన్‌చార్జి మిట్ట మధుకర్, డీ రిలే ఇన్‌చార్జి ఇండ్ల ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అనుగుల శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు మిడిపెల్లి అభిలాష్, సమ అశోక్, కట్కూరి కొండల్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఫిట్ కమిటీ సభ్యులు యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని, కార్మికుల సమస్యలపై పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోశాధికారి గూడ శ్రీకాంత్, ఏరియా ఆర్గనైజ్ సెక్రెటరీ గోళ్ల మహేందర్, ఆసరి విజయ్, ముత్తె సురేష్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

హాజీపూర్ : మండలంలోని వేంపల్లి శివారు పత్తి చేనులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఎస్సై గోపతి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం..వేంపల్లికి చెందిన మొగిలి సత్యం పత్తి చేనులో గుర్తు పట్టలేని స్థితిలో ఉన్న మృతదేహాన్ని స్థానికులు గమనించి సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలికి చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 50 నుండి 55 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. గ్రామ కార్యదర్శి ప్రతిభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పాఠశాలకు పూర్వ విద్యార్థి ఆర్థిక సాయం

తాంసి : మండల కేంద్రానికి చెందిన ప్రాథమిక పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి జూనియర్ లెక్చరర్ పాటిల్ నాగారావ్ పాఠశాలకు తన వంతు సాయంగా గురువారం రూ.5000 ఆర్థిక సాయం ప్రధానోపాధ్యాయులు గడ్డం ఆశారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకొని జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తూ తాను చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా విద్యార్థుల చదువుల అవసరం కోసం ఆర్థిక సాయం చేయడం అభినందనీయమన్నారు. నాగారావుకు సిబ్బంది, విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కవిత, సంతోష్, జూనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర ఉన్నారు.

ఆటవిడుపుగా ఆదిలాబాద్ పోలీసుల క్రీడలు

- అట్టహాసంగా ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అనునిత్యం పోలీసు విధుల్లో నిమగ్నమయ్యే పోలీసులకు ఆటవిడుపుగా వార్షిక క్రీడలు నిర్వహించారు. గురువారం పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు. అనంతరం పరేడ్ మైదానంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ వెంకటి ఆధ్వర్యంలో జిల్లాలోని ఐదు బృందాలుగా ఉన్న డిఎఆర్ ఈగల్స్, క్యూఆర్టి విక్టర్స్, ఆదిలాబాద్ స్ట్రైకర్స్, ఉట్నూర్ చాలెంజర్స్, హెచ్‌జి హంటర్స్‌గా ఉంటూ చక్కటి పరేడ్‌ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేశారు. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తూ శాంతి కపోతాలను, బెలూన్లను గాలిలోకి వదిలి పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించారు. అదేవిధంగా క్రీడాజ్యోతిని పరేడ్ మైదానం చుట్టూ తిరిగి ముఖ్య అతిథులకు అందజేయగా వారు క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం అదనపు ఎస్పీ బి.సురేందర్‌రావు క్రీడాకారులతో ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేయించారు.

క్రీడలాడుతూ శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలి : కలెక్టర్

క్రీడల్లో స్ఫూర్తి గొప్పదని, ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడుతూ మానసిక, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. క్రీడా పోటీలలోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందన్నారు. క్రీడలలో గెలుపోటములు సహజమని. ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని పేర్కొన్నారు. ప్రతిరోజు పోలీసు విధుల్లో బిజీగా గడిపేవారు ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారని తెలిపారు. క్రీడలతో ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేయడానికి ఆస్కారముంటుందని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు నిత్యం విధులలో నిమగ్నమై ఉంటారని, వాటిని మరిచిపోతూ ఉల్లాసంగా ఉత్సాహంగా వార్షిక క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. క్రీడలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. అనంతరం వాలీబాల్, క్రికెట్ క్రీడలను కలెక్టర్, ఎస్పీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వార్షిక క్రీడల్లో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, క్యారం, చెస్ తదితర అంశాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. పోలీసు విధులలో నిమగ్నమై ఉండే పోలీసు సిబ్బంది కలెక్టర్, ఎస్పీ టీబీ పరీక్షలను ప్రారంభించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ పరీక్ష చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.సురేందర్‌రావు, ఉట్నూర్ ఎఎస్పీ కాజల్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్.జీవన్‌రెడ్డి, హసిబిల్లా, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.



మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-నస్పూర్

స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ (ఆర్ఎస్ఈటిఐ)-ఉట్నూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జూట్ బాగ్ శిక్షణ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కిషన్, ఆర్ఎస్ఈటిఐ సంచాలకులు మహమ్మద్ గౌస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక పథకాల ద్వారా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ఆర్ఎస్ఈటిఐ-ఉట్నూర్ ఆధ్వర్యంలో 2 బ్యాచ్‌లకు జూట్ బాగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జన్నారం మండలంలో నవంబర్ 26, 2024 నుండి డిసెంబర్ 8, 2024 వరకు 13 రోజుల పాటు మొదటి బ్యాచ్‌లో 35 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు నిర్వహించిన శిక్షణ పూర్తి చేసుకున్న వారికి టూల్ కిట్లు, ధ్రువపత్రం అందించడం జరిగిందని తెలిపారు. 2వ బ్యాచ్‌లో లక్షెట్టిపేట మండలంలో డిసెంబర్ 30, 2024 నుండి జనవరి 11, 2025వ తేదీ వరకు 35 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ వ్యాపార అభివృద్ధికి ప్రభుత్వం తరుపున బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, ఉత్పత్తులను తయారు చేసి నిర్ణీత ధరతో విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూట్ సంచుల వినియోగాన్ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రత్యామ్నాయంగా జూట్ సంచులను ఉపయోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ జెడిఎం రాంచందర్, శిక్షకులు శ్రీనివాస్, ఆశన్న, సతీష్, స్వర్ణలత, గురువయ్య పాల్గొన్నారు.

జానపద కోలాట ఆటలతో మానసిక దృఢత్వం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జానపద కోలాట ఆటల వల్ల శారీరక, మానసిక దృఢత్వంతో పాటు గ్రామాల మధ్య స్నేహబంధాలు బలపడతాయని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. పట్టణంలో మంథనం ఒక సంకల్పం కళా సంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జడ కొప్పులాట ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం రాత్రి జరిగిన కోలాట ఉత్సవానికి ఎస్పీ గౌస్ ఆలం ముఖ్యాతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి కోలాటం ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక కాలంలో డిజె సౌండ్ సిస్టం ద్వారా యువత పెడదారి పడుతున్నారన్నారు. సంప్రదాయ లోక్ నృత్యాలు ముందు తరాలకు అందించేలా అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. మంథనం ఒక సంకల్పం వేదిక వారు ప్రాచీన కళలకు సంబంధించి శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. చిన్నారులు ప్రదర్శించిన కోలాటం ఆటను ఎస్పీ గౌస్ ఆలం తిలకించారు. వాయిద్యాల మధ్య పాట పాడుతూ కోల కొడుతు లయబద్ధంగా నృత్యం చేస్తూ కోలాటం ఆట ఆడారు. అనంతం ఎస్పీ మంథనం ఒక సంకల్పం కళా వేదిక నిర్వహకులు అల్లూరి నంజీవరెడ్డి, నిశీకాంత్ దేశ్‌పాండేలు శాలువాతో సత్కరించారు. కోలాటం ఆట ప్రాముఖ్యతను వివరించారు. జడ కొప్పు కోలాటం ఆటలో మరో గ్రామం కోలాట జట్లను ఆహ్వానించి ఆడించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో జైనథ్ మండలం దీపాయిగూడ గ్రామం కోలాట బృందం పాల్గొని కోలాటం ఆట ప్రదర్శించారు. మంథనం కళా వేదికలో ఇటీవల చిన్నారులు గీసిన చిత్రాలను ఎస్పీ తిలకించారు. కోలాట ఉత్సవాలు ఈ నెల 11 వరకు సాగుతాయని కళా వేదిక నిర్వాహకులు నిశీకాంత్ తెలిపారు.







విద్యుత్ షాక్‌తో కాంట్రాక్టు కార్మికుడు మృతి





నవతెలంగాణ-మంచిర్యాల

విద్యుత్ షాక్‌కు గురై విద్యుత్ శాఖ కాంట్రాక్టు కార్మికుడు రావుల సురేష్(38) మృతి చెందాడు. రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం రాత్రి సురేష్ మృతి చెందాడు. మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా గురువారం ఉదయం కుటుంబ సభ్యులు రహదారిపై బైటాయించి తమకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సురేష్ మృతి చెందాడన్నారు. విద్యుత్ సరఫరాను నిలిపివేయకుండానే ఎల్సీ తీసుకున్నారని తప్పుడు సమాచారం ఇచ్చి స్తంభం ఎక్కి తీగలను సరిచేయాలని అధికారులు సురేష్‌ను ఆదేశించారని తెలిపారు. తీగలు సరిచేస్తున్న క్రమంలో షాక్‌కు గురై స్తంభం పైనుంచి కింద పడి మృతి చెందాడని తెలిపారు. కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ధర్నా స్థలానికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేశారు. చివరకు విద్యుత్ శాఖ అధికారులు అక్కడకు చేరుకొని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ఉట్నూర్

అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న జక్కుల అడెల్లు లక్ష్మీ దంపతుల కుటుంబానికి గురువారం రెహమాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.పదివేల ఒకటి ఆర్థిక సాయాన్ని ఎస్ఎస్‌సీ మిత్రుల ద్వారా అందజేశారు. కుటుంబీకులు రెహమాన్ ఫౌండేషన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మతాల కంటే మానవత్వం గొప్పదని చాటి చెప్పేదే మన మిత్ర బృందం అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, మిత్రులు ఉన్నారు.



టౌన్ ప్లానింగ్ అధికారిణికి సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ తీసుకొని, జోనల్ ఫస్ట్ ర్యాంకు ద్వారా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా నిలవేణి ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా గురువారం స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో సన్మానించారు. అనంతరం నిలవేణి మాట్లాడుతూ సిలబస్, నమూనా పరీక్షలు, రీజనింగ్ ఎక్కువగా చదవడం వల్లనే ఉద్యోగం వస్తుందని తెలియజేశారు. తన సక్సెస్‌ను తోటి అభ్యర్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ సిబ్బంది ఎర్రమ్మ, నరేశ్, అరుణ, శ్రీవాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



సర్వీస్ రోడ్డు కావాలని నిరాహార దీక్ష



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

సర్వీస్ రోడ్డు కావాలని కడ్తాల్ గ్రామంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు నిర్మల్ పట్టణ సోఫీనగర్ కాలనీవాసులు గురువారం మద్దతు తెలిపారు. గ్రామానికి సర్వీస్ రోడ్డు కావాలని గత 30 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నామన్నారు. సర్వీస్ రోడ్డు లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మించాలని కోరారు. దీనిలో నగేశ్, గణేశ్, సంతోష్, చిన్నయ్య, జగత్, దేవేందర్ పాల్గొన్నారు.

ఆదివాసుల సాంప్రదాయ పూజలు



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలోని చింతగూడ గ్రామస్తులు దేవుడు స్నానం కొరకు గుడిరేవు గోదావరి పద్మల్‌పూరి కాకో స్థానంలో గురువారం ఆదివాసులు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు పాల్గొని మాట్లాడారు. పుష్య మాసంలో ఆదివాసులు చాలా పవిత్రంగా ఉంటారని, ఈ సాంప్రదాయం భావితరాలకు అందించాలని కోరారు. ఈ పూజ కార్యక్రమంలో గ్రామ పటేల్, దేవారి, కటోడ, పాటిల్ పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయురాలికి సన్మానం



నవతెలంగాణ-ఉట్నూర్

తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా గురువారం మండలంలోని లక్కారం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, కాంగ్రెస్ నాయకులు కలీం పాషా, కే.శ్రీనివాస్, సత్యం, షబ్బీర్‌ఖాన్ పాల్గొన్నారు.

ఫోక్ గ్రూప్ డ్యాన్స్‌లో రాష్ట్రంలో ద్వితీయ స్థానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్రస్థాయిలో జరిగిన యువజనోత్సవాలలో ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్ విద్యార్థులు, ఫోక్ గ్రూప్ డాన్స్‌లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో వారికి పుష్పగుచ్ఛం అందించారు. ప్రిన్సిపల్ డా.అతీక్ బేగం, వైస్ ప్రిసిపాల్ రఘు గణపతి, సూపరింటెండెంట్ కరుణాకర్, కొరియోగ్రాఫర్ దత్తు, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది గోపాల్, స్వప్న, అనిత, సంతోషిని, భువన పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

కుమ్మరి జాగృతి వెల్ఫేర్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి జాగృతి జిల్లా అధ్యక్షులు భూసారపు గంగాధర్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి రఘు, కొత్తపల్లి నగేష్, సిలారి సాయన్న, పోతుగంటి సాయి కుమార్, పోతుగంటి శ్రీనివాస్, కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్, గంధం సుధాకర్, గండ్రత్ రాజు ఉన్నారు.

ముస్తాబైన దేవరకోట ఆలయం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన దేవరకోట శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్ గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 5 గంటలకు శేష వాహన పల్లకి సేవ అనంతరం ఉత్తర ద్వారం ద్వారా దర్శనం ఉంటుందని పేర్కొన్నారు. 11న కూడా ఉత్సవం 13న స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణ నియంత్రణ, ధరణి దరఖాస్తుల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేయాలనీ, మండలాల వారీగా నది, వాగులు వంటి ఇసుక అందుబాటులో ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, రహదారులు, భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు వంటి వాటికి ప్రభుత్వ రికార్డులను పరిశీలించి, ఇసుక అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు, వాణిజ్య తదితర వాటికి రుసుము చెల్లించిన వారికే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలన్నారు. ఇసుక అక్రమ రవాణ జరుగకుండా గుర్తించిన ప్రాంతాలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు ప్రధాన రహదారులపై తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. మండల స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ, తహసీల్దార్‌లు సమన్వయంతో అక్రమంగా ఇసుక రవాణా చేసే వాహనాలను గుర్తించి సీజ్ చేయాలని అన్నారు. భారీ జరిమానాలు విధించడంతో పాటు సంబంధిత వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలనీ ఆదేశించారు. రెవెన్యూ మైనింగ్, పోలీసు శాఖల అధికారులు ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో మొత్తం 1665 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలలో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, వక్ఫ్ తదితర భూములను సర్వే నెంబర్ల వారీగా రికార్డులను సిద్ధం చేయాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించిన రిపోర్టులను అందజేయాలన్నారు. మండలాల వారిగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్‌రెడ్డి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్, ఈడీఎం నదీమ్, తహసీల్దార్ పాల్గొన్నారు.

బాలికల హక్కులను కాపాడుదాం



నవతెలంగాణ-తాంసి

బాలబాలికల హక్కులను కాపాడడానికి మేమున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ బోనగిరి సౌజన్య అన్నారు. గురువారం తాంసి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో షూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్య వివాహరహిత భారతదేశం అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ మాట్లాడారు. ప్రస్తుతం బాలబాలికలపై ఎన్నో అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని అన్నారు. లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో పిల్లలకు స్నేహపూర్వక న్యాయ సేవలు అందించేందుకు పారా లీగల్ వాలంటరీస్‌ను నియమించినట్లు తెలిపారు. బాల కార్మికులు లేని, బాల్య వివాహాలు లేని, బాలల అక్రమ రవాణలేని గ్రామంగా మారుద్దామని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చదువును మధ్యల మానివేయొద్దన్నారు. షూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమం అభినందనీయమన్నారు. పిల్లలకు అన్ని హక్కులు ఉన్నాయని, ఆ హక్కులను వారు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ హక్కులను కాపాడడానికి వ్యవస్థ పని చేస్తుందని గుర్తు చేశారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఏ విధంగా అరికట్టొచ్చు, ఏ విధంగా ఆపొచ్చు వివరించారు. మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ పవర్ యశోద మాట్లాడుతూ బాల్య వివాహాలతో జరిగే అనర్థాలను క్లుప్తంగా వివరించారు. ఆపదలో ఉన్న ఆడపిల్లలు ఎవరైనా డయల్ 100, 1098, సమాచారం ఇవ్వాలన్నారు. సఖి కేంద్రం ద్వారా కల్పిస్తున్న బాధిత మహిళలకు, ఆడపిల్లలకు అండగా ఉంటూ వారి పక్షాన నిలబడతామన్నారు. అనంతరం ముఖ్య అతిథులను షూర్ ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ కె.వినోద్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపాల్, సుదర్శన్, షూర్ ఎన్జీవో ఫీల్డ్ సూపర్‌వైజర్ కిరణ్, కోఆర్డినేటర్ వినోద్, పవర్ యశోద, రాజేంద్రప్రసాద్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ సతీష్, కమిటీ చైర్మెన్ వెంకట స్వామి, మాజీ సర్పంచ్ కృష్ణ, పాఠశాల, కేజీబీవీ, కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు రహిత యువ సమాజాన్ని నిర్మించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రతి ఒక్కరూ పొగాకు రహిత యువ సమాజాన్ని నిర్మించడాని కృషి చేయాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. పొగాకు రహిత విద్యాసంస్థల ఏర్పాటులో భాగంగా గురువారం పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పొగాకు ఉత్పత్తులకు ఎక్కువగా అలవాటు పడుతున్నారని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వాడకం వలన కలిగే అనర్థాలపై యువత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి దూరంగా ఉండాలంటే పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని మానేయాలని తెలిపారు. సిగరెట్లు తాగడం, గుట్కా, ఖైని, అంబర్ లాంటి పదార్థాలు వాడటం వలన నోటిక్యాన్సర్‌తో పాటు అనేక ఇతర సమస్యలు వస్తాయని తెలిపారు. మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం వారిచే అమ్మించడం కొట్ప చట్టం ప్రకారం నేరమని తెలిపారు. ఎవరైనా మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ పిల్లలు ఎవరైనా పొగాకు ఉత్పత్తులు వాడినట్లు తల్లిదండ్రులు గుర్తిస్తే, తమ దగ్గరలోని మానసిక నిపుణుల వద్దకు తీసుకువెళ్లాలని సూచించారు. 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఉచిత కౌన్సిలింగ్ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అతిక్ బేగం, వైస్ ప్రిన్సిపాల్ రఘు, అధ్యాపకులు చవాన్ అనిత, సోషల్ వర్కర్ చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసుల పనితీరును ఆన్‌లైన్‌లో తెలియజేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పోలీసుల పనితీరును ఆన్‌లైన్‌లో తెలియజేయాలని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్‌ను తెలియజేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్‌ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్ సిబ్బంది సమక్షంలో ప్రజా అభిప్రాయానికి సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇదివరకు రాష్ట్ర పోలీసుల సేవలపై అవుట్‌సోర్సింగ్ సిబ్బంది కాల్స్ ద్వారా సేకరించి ప్రజల నుంచి అభిప్రాయాన్ని సేకరించేవారు. ప్రస్తుతం పిటిషన్ ఎఫ్ఐఆర్ ఈ చలాన్ పాస్పోర్ట్ ధ్రువీకరణ, ఇతర అంశాలపై పోలీసు అధికారుల ప్రతిస్పందన ప్రవర్తన వారి అభిప్రాయాలను నమోదు చేయవచ్చును. పోలీస్ స్టేషన్‌లో, అధికారులు సేకరించిన అభిప్రాయాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌లో రేటింగ్ చేయబడతారని తెలియజేశారు. ఈ అభిప్రాయ సేకరణను సరికొత్త నూతన సాంకేతికత క్యూఆర్ కోడ్ ద్వారా నవీకరించబడిందని తెలియజేశారు. ఇంతకు ముందు పద్ధతిలో లేనటువంటి పోలీసు సేవలు పిటిషనర్, బాధితులు తమ అభిప్రాయాన్ని ప్రస్తుతం సులభంగా అందించడానికి ఇలాంటి ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ క్యూఆర్ కోడ్ ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్‌లలో ప్రజలకు సులభంగా కనిపించే విధంగా రిసెప్షన్ సెంటర్, స్టేషన్ హౌస్ అధికారి రూమ్‌లో, ప్రజలు వేచి ఉండే గదిలో, బయటి ప్రవేశ ద్వారం వద్ద అందుబాటులో ఉంటుందని తెలిపారు. సిబ్బంది అందరికీ ఇలా ఈ పోస్టర్లు చెరిగిపోకుండా, దెబ్బతినకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

విద్యుద్ఘాతంతో రైతు మృతి చెందిన ఘటన దిలావర్‌పూర్ మండలంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. సాంగ్వి గ్రామానికి చెందిన పంతులు భూమన్న (69) తన వ్యవసాయ పంట పొలంలో బోరు మోటారు స్టార్ట్ చేయబోగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

సినీ ఫక్కీలో డ్రైవింగ్ రూ.2లక్షలు నష్టం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని ఏమాయికుంటలో బుధవారం రాత్రి మ్యాక్స్ వాహనం అతివేగంగా సినీ ఫక్కీలో ఢీకొట్టడంతో కిరాణ కొట్టు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో కిరాణ షాపులో ఉన్న విలువైన వస్తు సామాగ్రి రూ.2.0 లక్షల వరకు ధ్వంసమైందని బాధితులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కిరాణ దుకాణం మూసిన తరువాత అర్ధరాత్రి సుమారు 11.30 గంటలకు మూత్నూర్‌కు చెందిన ఓ వ్యాపారి మ్యాక్స్ వాహనం ఏమాయికుంట వద్ద అతి వేగంతో కిరాణ కొట్టుకు ఢీకొంది. దీంట్లో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రిమ్స్‌కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

మతిస్థిమితంలేని వ్యక్తికి దుస్తువులు అందజేత



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

సారంగాపూర్ మండలం అడెల్లి గ్రామానికి చెందిన రవి(40) గత కొన్ని నెలలుగా జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో మతిస్థిమితం కోల్పోయి దుస్తువులు లేకుండా తిరుగుతున్నాడు. ఈ విషయాన్ని గమనించిన పోలీస్ సంతోష్ కుమార్ ఆసుపత్రి సిబ్బంది రమేష, ముత్తన్నలు వ్యక్తికి దుస్తువులు వేయించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఉట్నూర్

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని, ఇలాంటి జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ టి.ప్రతాప్ సింగ్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రాన్యూల్స్ ఫార్మా కంపెనీ వారి నియమకాలు జరిగాయని అన్నారు. కంపెనీ ప్రతినిధులు మెహర్‌బాబు, రుత్విక్, వినోద్, మహేష్ పాల్గొని, అభ్యర్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 75 మంది అభ్యర్థులు హాజరు కాగా, 07 మంది ఎంపికైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ శేక్ ముజీబ్, డాక్టర్ నర్సింగ్‌రావు, డాక్టర్ అనిత, రాణి, డాక్టర్ రవీందర్, కరుణాకర్, శ్రీకాంత్, డాక్టర్ నవీన్, డాక్టర్ కిషన్, చైతన్య కృష్ణ పాల్గొన్నారు.

ముగ్గురి మృతికి కారణమైన ఆటో డ్రైవర్ అరెస్ట్



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

అతిగా మద్యం తాగి ఆటో నడిపి ముగ్గురి మృతికి కారణమైన మండలంలోని దేగామ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పాలెపు రాకేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 7న ఆటోడ్రైవర్ పాలెపు రాకేష్ అతిగా మద్యం తాగి తన ఆటోలో పరిమితికి మించి 11 మంది ప్రయాణికులను ఎక్కించుకోవడంతో అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న గిర్నూర్ గ్రామానికి చెందిన అన్నెల అడెల్ల అక్కడికక్కడే మృతి చెందింది. మరికొంతమందికి గాయాలు కాగా వారిని ఆస్పత్రికి తరలించగా మైలారపు అరుణ్, బల ఆశన్న చికిత్స పొందుతూ మరణించారు. గాయపడిన మిగతా ప్రయాణికులు వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనలో బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్‌లో వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు సీఐ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కుమురంభీం ఆసిఫాబాద్
శుక్రవారం | జనవరి 10, 2025 | www.navatelangana.com

విద్యార్థులకు అల్పాహారం అందజేత

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పదవ తరగతి విద్యార్థుల కోసం కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన అల్పాహారం పంపిణీ కొనసాగుతుందని గురువారం బురుగూడ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ఆదేశాలమేరకు 10వ తరగతి విద్యార్థులకు మూడవ రోజు అల్పాహారం అందజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించేల కృషి చేయాలని నాయకులు ఉపాధ్యాయులను సూచించారు. కార్యక్రమంలోకాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అసాద్, బీసీ సంఘం జిల్లా నాయకులు రూపునర్ రమేష్, మాజీ ఎంపీటీసీ మేకర్తి శ్రీనివాస్, అరుణ్, సంజీవ్, శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదశివ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా యువకుడు మృతి

నవతెలంగాణ-కౌటాల



అనుమాన స్పదంగా ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని బోదంపెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్ తెలిపిన వివరాల ప్రకారం గుర్లె శ్రీనివాస్(25) జనవరి ఒకటిన తన బండి స్కిడ్డై కిందపడిపోయాడు. మూడు రోజుల నుండి జ్వరంతో బాధపడుతున్నాడు. అత్తగారు ఊరైన కన్నెపల్లిలో ఉన్నాడు. బుధవారం సాయంత్రం 7గంటల ప్రాంతంలో తీవ్రమైన జ్వరం, ఎక్కిళ్లు రావడంతో పరిస్థితి విషమించడంతో చికిత్సకు ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయినాడు. తన కొడుకు మరణంపై అనుమానం ఉందని తల్లి గుర్లె నానాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధూకర్ తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సంజీవనగర్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి భోజనం ఏ విధంగా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటగది, బియ్యం నిల్వ చేసే స్టోర్ రూమ్, బియ్యాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన రిజిస్టరు, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, మధ్యాహ్న భోజన రుచి రిజిస్టరులను తనిఖీ చేసినంతరం పాఠశాలలో జరిగిన ముగ్గుల పోటీలలో ముగ్గులు వేసిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రియాంక, ఉపాధ్యాయులు సతీష్, తిరుమల, ఆర్ఐ సురేష్ పాల్గొన్నారు.

గంజాయి సాగు, విక్రయాలకు పాల్పడిన వ్యక్తికి జైలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గంజాయి సాగు చేస్తున్న కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ. లక్ష జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ తీర్పు ఇచ్చారు. జైనూర్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం జైనూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ తిరుపతి సిబ్బందితో 14అక్టోబర్2021న గౌరీ గ్రామానికి చెందిన సీడం భరత్ తన వ్యవసాయ క్షేత్రంలో గంజాయిని సాగు చేస్తున్నాడన్న సమాచారం మేరకు తనిఖీ చేశారు. గంజాయి మొక్కలు లభ్యమవడంతో విచారించగా గంజాయిని సాగు చేస్తు, విక్రయాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నాడు. అప్పటి సీఐ హనూక్ వారిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కేసు బుక్ చేసి కోర్టులో హాజరుపరచగా పీపీ జగన్మోహన్‌రావు సాక్షులను కోర్టులో హాజరుపరచగా జడ్జి ఎంవీ రమేష్ పై తీర్పును ఇచ్చారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత ఏఎస్పీ చిత్తరంజన్, జైనూర్ సీఐ రమేష్, ఎస్సై సాగర్, కోర్టు ఆసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్‌సింగ్, కోర్ట్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

గెస్ట్ టీచర్ పోస్ట్‌కు దరఖాస్తులు

నవతెలంగాణ-సిర్పూర్(టి)

కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న సీఆర్టీ ఫిజికల్ సైన్స్, హిందీ, తెలుగు పోస్ట్‌కు గెస్ట్ ఫాకల్టీగా దరఖాస్తులు స్వీకరిస్తునట్లు ప్రత్యేకాధికారి నాగసుధ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే మహిళా స్థానిక జిల్లాకి చెందిన వారై ఉండాలని, డిగ్రీ, బీఎడ్‌తో పాటు టెట్ అర్హత ఉండాలని, పీజీ సీఆర్టీ తెలుగు పోస్టుకి ఎంఏ తెలుగు బీఈడీ అర్హత గల, నర్సింగ్‌కు బీఎస్సీ నర్సింగ్ చేసి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 11న సాయంత్రం 4గంటలలోపు కేజీబీవీలో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో గురువారం ఉమ్మడి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలుర జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, ఎసీఎంఓ ఉద్ధవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ ముఖ్య అథితులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. పోటిల్లో మంచి క్రీడ నైపుణ్యం కనబర్చిన 16 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ జట్టుకు ఈ నెల 11 నుంచి 17 వరకు ఏడు రోజుల పాటు ఆసిఫాబాద్‌లో రెసిడెన్స్ క్యాంపు నిర్వహిస్తామని ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ నెల 18,19, 20 మూడు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో జరిగే 46వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జంగు, గిరిజన ఆశ్రమ పాఠశాలల క్రీడాధికారి మీనారెడ్డి, కోచ్‌లు అరవింద్, రాజశేఖర్, రాకేష్, సీనియర్ క్రీడకారులు సంజయ్ పాల్గొన్నారు.

సిమెంట్ కుర్చీల వితరణ

నవతెలంగాణ-రెబ్బెన

తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిపోయే ప్రజల సౌకర్యార్థం మండలం చిలుకమారి గూడెం గ్రామానికి చెందిన ఎరుబోతుల శ్రీధర్ తమ తల్లిదండ్రులు ఎరుబోతుల భీమయ్య, లక్ష్మీ సరస్వతి, ఎరుబోతుల గాంధీ కేసరిబాయి జ్ఞాపకార్థం సిమెంటు కుర్చీలు ఏర్పాటు చేశారు. శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన మానవత్వ భావంతో తమకు తోచిన విధంగా ప్రజలకు సౌకర్యాల నిమిత్తం పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలంలోని నజ్రుల్‌నగర్, జంబుగ, గన్నారం విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఎఈ రాంప్రసాద్ తెలిపారు. మండలంలోని ఈజ్‌గాం 132/33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఈ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలో వివిధ అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టే భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి నీటిపారుదల, ఆర్అండ్‌బీ, సింగరేణి, రైల్వే, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లాలోని వివిధ ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, వంతెనలు, రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, సింగరేణి, రైల్వే లైన్లో విస్తరణలో అవసరమైన భూముల సేకరణ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులైన కుమురంభీం ప్రాజెక్టు, జగన్నాథపూర్ ప్రాజెక్టు, పీపీ రావు ప్రాజెక్టు, చెరువుల నిర్మాణం, కాలువల నిర్మాణం, రైల్వే లైన్ల ఏర్పాటులో సింగరేణి ఉపరితల గనుల ఏర్పాటుకు అవసరమయ్యే భూములకు భూ సేకరణ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అవసరమైన ప్రతిపాదనలు రైతుల అంగీకారం తీసుకొని అవార్డులను రూపొందించాలని, అవార్డులు ఆమోదం పొందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం త్వరగా చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, భూ సేకరణపై కోర్టులలో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారమయ్యే విధంగా కోర్టులకు నివేదికలు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు గుణవంత్ రావు, ప్రభాకర్, సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్, రెవెన్యూ, రోడ్లు-భవనాలు, పంచాయితీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీపీల అభివృద్ధికి కృషి చేయాలి

జిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులతో పంచాయితీల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో జరిగే అభివృద్ధితో రాష్ట్ర, దేశ అభివృద్ధి జరుగుతుందని, జిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధి దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ క్రింద 4 క్లస్టర్లు ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, మండల కేంద్రాలలో వివిధ పనులకు, వారసంతకు వచ్చే ప్రజలకు ప్రజా మూత్రశాలల నిర్మాణానికి స్థలాలను గుర్తించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని, గ్రామపంచాయతీ పరిధిలో 100 శాతం ఇంటి పనులు వసూలు చేయాలని తెలిపారు. వచ్చే వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా నిరంతరం నీటిని అందించే విధంగా కార్యచరణ రూపొందించాలని, క్యాటిల్ షెడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణ



నవతెలంగాణ-రెబ్బెన

ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ డాక్టర్ నీలం సంపత్ అన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుండి 31 వరకు నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం రెబ్బెన మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన నీలం సంపత్ మాట్లాడుతూ ప్రపంచంలో వాహనాల సంపదలో ఒక శాతం వాహనాలను కలిగి ఉన్న మన దేశం, ప్రమాదాలలో మాత్రం 11వ శాతంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో 84 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాలతోనే జరుగుతున్నాయని అన్నారు. సీటు బెల్ట్, హెల్మెట్‌లు ధరించడంతో పాటు ట్రాఫిక్ నియమాలు తుచ తప్పకుండా పాటిస్తే ప్రమాదాల బారి నుండి తప్పించుకోవచ్చని అన్నారు. అతివేగం, మొబైల్ ఫోన్స్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అమరేందర్‌రెడ్డితో పాటు లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ జీ కవిత అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాల్లో భాగంగా గురువారం బస్టాండు ఎదుట ఆటోస్టాండు వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండలన్నారు. అనంతరం హెల్మెట్ లేకుండా వెళుతున్న వాహన చోదకులను ఆపి గులాబి పువ్వును ఇచ్చి హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది డి సంతోష్ కుమార్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



నిత్యం విధి నిర్వహణలో ఉండే పోలీసులకు క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్పీ డీవీ శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ 2025ని లాంఛనంగా ప్రారంభించారు. మంచి ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్స్‌కు ఎంపిక చేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి వాలిబాల్ ఆడి అందరిని ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం బిజీగా ఉన్న సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సాహాన్ని నింపుతుందనే ఉద్దేశ్యంతో జిల్లాలో స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేశామన్నారు. ఈ మీట్‌లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహకంగా పాల్గొనాలని, ఆటల్లో గెలుపోటములనేవి సహజమేమని గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల చివరలో కరీంనగర్‌లో జరిగే స్టేట్ లెవెల్ స్పోర్ట్ మీట్‌కు పంపిస్తామన్నారు. విధులు నిర్వహించే సిబ్బందికి ఇలాంటి క్రీడల వలన ఉద్యోగుల్లో స్నేహ సంబంధాలు ఏర్పడటంతో పాటుగా ఉద్యోగుల్లో నూతనోత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య, ఆర్ఐ ఎంటీఓ అంజన్న, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రాణాప్రతాప్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని డిగ్రీ కళాశాలలో గురువారం సిర్పూరు పేపర్ మిల్లు మరియు భారతీయ యువశక్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాపార మార్గదర్శకులు, వ్యాపార నిర్వాహకులు సోషల్ లైన్ గ్రీన్ వ్యాపారాభివృద్ధి పథకాలు, స్వయం ఉపాధి మార్గాల కోసం పారిశ్రామిక ఉత్పత్తి సేవా రంగాలలో విద్యార్థులు రాణించేందుకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ టి మురళీ మనోహర్‌రావ, జిల్లా పరిశ్రమల అధికారి ఎం అశోక్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకులు కల్పించే రుణ సదుపాయాలను వినియోగించుకొని వ్యాపారాలు సాగిసునే ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్న సమాచారం కావాలన్న తాము ఇవ్వడానికి అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఎస్పీఎం ప్రతినిధి రీనా బిల్వాల్, ఎంపీడీఓ రమేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డి లక్ష్మీనరసింహం, భారతీయ యువశక్తి ట్రస్ట్ బృందం సభ్యులు అశోక్, పాపయ్య, ప్రవీణ్, శంకర్, ఔత్సహికులు పాల్గొన్నారు.

ఇకనుంచి పోలీసుల పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ

- క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్‌బ్యాక్ సేకరణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఇచ్చినప్పుడు వారికి అందుతున్న సేవలు గురించి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ డీవీ శ్రీనివాస్ అన్నారు. గురువారం క్యూఆర్ కోడ్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయలు తెలుసుకోవడానికి క్యూఆర్ కోడ్‌ను లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాలు, డీఎస్పీ ఆఫీసులు, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదుదారులకు సంబంధించి వారి ఫిర్యాదులపై పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు, పనితీరు ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయం తెలియజేయాలనుకుంటున్నరో అందుకోసం క్యూ ఆర్ కోడ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, ఇన్స్‌పెక్టర్ రవీందర్, ఎస్‌బీ సీఐ రాణాప్రతాప్, ఎస్సైలు చంద్రశేఖర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

జీపీని విడగొట్టొద్దు.. కలిసి ఉంటాం



నవతెలంగాణ-కౌటాల

మా జీపీని విడగొట్టద్దని తాము కలిసే ఉంటామని కౌటాల గ్రామపంచాయతీలోని సదాశివపేట శివలింగాపూర్ నదిమాబాద్ కాలనీవాసులు స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తా వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల ఈ విషయమై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కానీ కొంతమంది రాజకీయ లబ్ధి కోసం మా కాలనీలను వేరుచేసి మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నాలను విరమించుకోవాలని హెచ్చరించారు. గ్రామపంచాయతీ నుండి ఈ మూడు కాలనీలను విడగొట్టితే ఇవి అభివృద్ధిలో ఏ విధంగా కూడా ముందుకేళ్ళవని, కౌటాలలో కలిసి ఉంటే కొంత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కౌటాల గ్రామపంచాయతీని విడగొట్టకుండా చూడాలన్నారు. ఇందులో నదిమాబాద్, శివలింగాపూర్, సదాశివ పేట గ్రామస్తులతో పాటు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొమురం మాంతయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, నాయకులున్నారు.

గిరిజన కమిషనర్‌ను కలిసిన సిడాం వంశీయులు



నవతెలంగాణ-కెరమెరి

హైదరాబాద్‌లో ట్రైబల్ కమీషనర్ శరత్‌ను ఆదివాసీ నాయకులు, సిడాం వంశీయులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోతురాజు ధర్మరాజు ఉత్సవాలకు సంభందించిన గోడ ప్రతులను కమీషనర్ చేతుల మీదుగా ఆవిష్కరించి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే పోతురాజు ధర్మరాజు ఉత్సవాలకు హాజరు కావాలని కమీషనర్‌ను కోరారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పోతురాజు ఆలయం వద్ద భక్తులకు తాగు నీరు ఏర్పాటుకు కృషి చేయాలని, విద్యుత్, మరుగుదొడ్లు, కమిటీ హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో కుమురం భీం ఉత్సవ కమిటి చైర్మన్ పెందూర్ రాజేశ్వర్, పోతురాజు ఆలయ కమిటీ సభ్యులు సిడాం ధర్మ, సిడాం బాపూరావు, రాజు, సిడాం రాజు పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

నవతెలంగాణ-కౌటాల

విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయుడు ఇందురావు అన్నారు. గురువారం మండలంలోని మొగడ్ దగడ్ ప్రాథమికోన్నత పాఠశాలలో కరాటేలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రంకెన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కుంగ్‌ఫు 5వ రాష్ట్రస్థాయి కరాటే కుంగ్ ఫు ఛాంపియన్‌షిప్ 2025 పోటీలు ఇటీవల మంచిర్యాల జిల్లాలోని త్రినేత్ర ఫంక్షన్ హాల్ సోమగూడెంలో నిర్వహించారు. ఈ పోటీలలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మొగడ్ ధగఢ్‌లోని ముగ్గురు విద్యార్థినులు ఎలేకర్ మోహిని, ఎలేకర్ పల్లవి, కన్నాకే ప్రియాంక టీం మూమెంట్ పోటీలలో బంగారు పథకాలు సాధించారు. వారిని అభినందించి విద్యార్థులు క్రీడల్లో రాణించి మంచి పేరు తీసుకరివాలన్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ అంజన్న అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని విజయం సాధించాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగాసింగ్, సోయం సంతోష్, విద్యారాణి పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పెద్దపల్లి ఎంపీ

నవతెలంగాణ-మందమర్రి



సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో దివంగత వెంకటస్వామి స్మారకార్థం సోషల్ మీడియా వారియర్స్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతలోని ప్రతిభను వెలికి తీయడంతో పాటు సామాజిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పోటీల్లో క్రీడాస్ఫూర్తిని చాటాలని సూచించారు.

కలమడుగు విద్యార్థికి రాష్ట్ర స్థాయి ఫస్ట్ ర్యాంక్

నవతెలంగాణ-జన్నారం



పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన బయోసైన్స్ టాలెంట్ పరీక్షలో మండలంలోని కలమడుగు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి మంతెన అంజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడనీ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి యాదయ్య, పాఠశాల గైడ్ టీచర్ ముల్కళ్ళ తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థి అంజన్‌ను అభినందించారు. కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, ఏపీసీ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

త్వరలో పనులు ప్రారంభిస్తాం

- శ్రీరాంపూర్ ఏరియా జీఎం సూర్యనారాయణ



నవతెలంగాణ-జైపూర్

ఇందారం-టేకుమట్ల గ్రామాల మధ్య మినీ స్టేడియం పనులు త్వరలో ప్రారంభిస్తామని శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ సూర్యనారాయణ అన్నారు. గురువారం ఇందారం ఓపెన్ కాస్ట్ గని పీఓ వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి గ్రామాల మధ్యన గల ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. టెకుమట్ల గ్రామంలో అభివృద్ధి పనులు, టేకుమట్ల మధ్య జిమ్ ఏర్పాటు విషయమై ఇటీవల గ్రామస్తులు జీఎంను కలిసిన సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి స్థితిగతులను పరిశీలించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు టేకుమట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులు, మినీ జిమ్ ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు, టేకుమట్ల గ్రామానికి చెందిన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


మాస్క్ ధరించిన కలెక్టర్

నవతెలంగాణ-తాండూర్

హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలున్న నేపథ్యంలో గురువారం మండలంలో పర్యటించిన కలెక్టర్ కుమార్ దీపక్ మాస్కు ధరించారు. శీతాకాలం దృశ్య హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలున్నాయన్న వార్తలు నేపథ్యంలో కలెక్టర్ మాస్కు ధరించి ప్రజలకు ముందస్తు జాగ్రత్తలను సూచన ప్రాయంగా తెలియజేశారు. హెచ్ఎంపీవీ వైరస్ ప్రభావం శీతాకాలంలో పెరుగుతుందని, శ్వాసకోశ ఇబ్బంది, సాధారణ జలుబు వంటి లక్షణాలుండవచ్చునని తెలిపారు. దీని నివారణకు ఇప్పటికే మందులున్నాయని పేర్కొన్నారు. వైరస్ పట్ల అంతగా ప్రజలు భయాందోళన చెందవద్దని ఇది సాధారణ వైరస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన విషయాన్ని తెలియజేశారు.

పారిశుధ్యంపై అలసత్వం వహించొద్దు

- జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-జన్నారం

గ్రామాల్లోని పారిశుధ్యంపై అలసత్వం వహించొద్దని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం మండలంలోని తపాలాపూర్, ఇంధన్‌పెల్లి గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలో సానిటేషన్, కంపోస్ట్ నిర్వహణ, వైకుంఠ ధామం, నర్సరీ నిర్వహణ వాటర్ సప్లయి నిర్వహణలో కార్యదర్శులకు సూచనలు చేశారు. వాటిని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటికెళ్లి తడి, పొడి చెత్త సేకరణ, ప్లాస్టిక్ సేకరణ చేపట్టాలన్నారు. నర్సరీలలో ఉన్న మొక్కలు ఎండిపోకుండా నీరు పోసి పూర్తిస్థాయిలో సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో జన్నారం ఎంపీఓ జలంధర్, తపాల్‌పూర్, ఇందన్‌పెల్లి పంచాయతి కార్యదర్శులు రమేష్, చంద్రమౌళి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని ప్రాథమిక పాఠశాల పొన్కాల్ క్యాలెండర్‌ను తహసీలార్ రాజ మనోహర్ ఆవిష్కరించారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్న ఆయన పిల్లల వ్యక్తిగత చిత్రపటాలతో కూడిన క్యాలెండర్లు రూపొందించడం వినూత్నమైన కార్యక్రమమన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. క్యాలెండర్ తయారీకి సహకారం అందించిన జన్నారం లయన్స్ క్లబ్ సభ్యులను ఆభించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే. రాజేశం, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కస్తూరి సతీష్, జనరల్ సెక్రెటరీ కె.సందీప్ కుమార్, జడ్‌సీ మెంబర్ అంజిత్ రావు, ఉపాధ్యాయులు కస్తూరి శ్రీకాంత్, వనిత, దీవెన, సుజాత, అజార్ పాల్గొన్నారు.

రాత పరీక్షలను నిర్వహించాలి

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణిలో ఇంటర్నల్ జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్షలను నిర్వహించి, ఖాళీలను భర్తీ చేయాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీ సైదా ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి యాజమాన్యం గత సంవత్సరం దాదాపు 360 ఇంటర్నల్ జూనియర్ అసిస్టెంట్ ఖాళీలున్నాయని ప్రకటించి వాటిని భర్తీ చేయకపోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. శ్రీరాంపూర్ డివిజన్‌లో జూనియర్ అసిస్టెంట్లు, క్లర్కుల కొరత చాలా తీవ్రంగా ఉందని దీనివల్ల కార్మికుడు ఇబ్బందులకు గురవుతున్నారని, యాజమాన్యం పరిపాలన కుంటుపడుతుందన్నారు. చాలా గనులు, డిపార్ట్‌మెంట్లలో యాజమాన్యం క్లర్కులు లేక జెండర్ మస్తులతో క్లర్కులు చేసే పనిని చేయిస్తున్నారన్నారు. గనులలో డిపార్ట్‌మెంట్లలో మహిళా కార్మికురాల సంఖ్య ఎక్కువ ఉందని చెప్పుకుంటున్న యాజమాన్యం ఈ ఖాళీలను భర్తీ చేయడం వల్ల ఆ సమస్య పరిష్కారం అవుతుందని, కాబట్టి వెంటనే యాజమాన్యం ఇంటర్నల్ జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

పెన్షన్ ఫండ్ బలోపేతంపై కొనసాగుతున్న చర్చ

- స్వచ్ఛంద సహకారం పెంచాలంటున్న యూనియన్ ప్రతినిధులు



నవతెలంగాణ-జైపూర్

కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బలోపేతం కోసం ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీలో పెన్షన్ ఫడ్ పెంపు విషయంలో చర్చలు కొనసాగుతున్నాయి. కోలిండియా లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో ఇటీవల ఉన్నత స్థాయి కమిటీ నాల్గవ సారి సమావేశమైంది. దీనికి ముందు మూడు పర్యాయాలు సమావేశమైన ఈ కమిటీలో స్వచ్ఛంద సహకారం పెంచాల్సిన అవసరమని కార్మిక సంఘాల నాయకులు ప్రతిపాదించారు. కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌కు సంబంధించి స్వచ్ఛంద సహకారం పెంచాలన్న చర్చను కార్మిక సంఘాల నాయకులు కొనసాగించినట్టు తెలిసింది. కాగా కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఇన్‌స్టిట్యూట్‌కు కోలిండియా మేనేజ్‌మెంట్ టన్నుకు రూ.10 చొప్పున స్వచ్ఛంద సహకారం అందిస్తోంది. అయితే కోలిండియ స్వచ్ఛంద సహకారం టన్నుకు రూ.25 చొప్పున చెల్లించాలని యూనియన్ ప్రతినిధులు ప్రతిపాదిస్తున్నారు. ఈ విధంగా పెంచితే 2036-38 వరకు పెన్షన్ ఫండ్‌కు పటిష్టత వస్తుందని అభిప్రాయపడుతున్నారు. కోలిండియా లిమిటెడ్ కంట్రిబ్యూషన్ టన్నుకు రూ.35 నుండి 40 పెంచాలన్న ప్రతిపాదనపై చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. స్వచ్ఛంద సహకారం పెంచే నిర్ణయాన్ని ఒక సారి పరిగణలోకి తీసుకోవాలని యూనియన్ ప్రతినిధులు ప్రస్తావించారు. అయితే ఈ విషయంలో తుది నిర్ణయం సీఎంపీఎఫ్ ధర్మకర్తల మండలి తీసుకోవల్సి ఉందని ఉన్నత స్థాయి కమీటీ తెలిపినట్టు సమాచారం. పెన్షన్ ఫండ్ పెంపు విషయమై ఇది వరకు జరిగిన సమావేశాల్లో కూడా పెన్షన్ ఫండ్ బలోపేతంపై చర్చ కొనసాగింది. నాల్గవ సారి కలకత్తలో జరిగిన సమావేశంలో కోలిండియా డైరెక్టర్ పర్సనల్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ వినయ్ నిరంజన్‌తో పాటు ట్రస్ట్ బోర్డు సభ్యులు బీఎంఎస్ నాయకులు కే.లక్ష్మారెడ్డి కూడా హాజరు కాకపోయిన ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. 2024 డిసెంబర్ 26న జరిగిన సమావేశంలో పింఛన్ చెల్లింపు బాధ్యత యాజమాన్యందే అన్న ప్రతిపాదన పరిశీలించాల్సి వస్తే..పెన్షన్ ఫండ్ బలోపేతం చేయడానికి ఈ మొత్తం కోలిండియా లిమిటెడ్ (సీఐఎల్) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) నిధులు విడుదల చేయాలి. ఈ క్రమంలో పింఛన్ చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బంది ఉండదని సమావేశంలో ప్రతినిధులు స్పష్టం చేసినట్టు తెలిసింది.

పింఛన్ నిధి పటిష్టతకు కమిటీ

బొగ్గు పెన్షన్ ఫండ్ పటిష్టత కోసం 2024 జూన్ నెలలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. ఈ మేరకు మొదటి సమావేశం 2024 జూలై 1న ఏర్పాటు చేసుకోగా ఈ కమిటీలో యూనియన్ ప్రతినిధిగా సీఐటీయూ నాయకుడు డీడీ రామనందన్ మాత్రమే హాజరయ్యరు. రామానందన్ అభ్యర్థన మేరకు హెచ్ఎంఎస్, బీఎంఎస్, ఏఐటీయూసీ ప్రతినిధులను కూడా కమిటీలో చేర్చినట్టు సమాచారం. అనంతరం 2024 సెప్టెంబర్ 30న ఢిల్లీలో ఒకసారి 2024 డిసెంబర్ 26న మూడవ సారి ఈ ఉన్నత స్థాయి కమిటీ సమావేశమైంది. ఇటీవల ఏర్పాటు నాల్గవ సమావేశంలో కూడా పెన్షన్ ఫండ్ బలోపేతంపై స్పష్టత కాకపోయినా కార్మిక సంఘాల ప్రతినిధులు కార్మికుల పెన్షన్ స్థిరత్వం కోసం ప్రతిపాదనలు వినిపిస్తున్నారు. ఏదిఏమైనా పెన్షన్ ఫండ్ బలోపేతం చేయడంతో పాటు పెన్షన్ పెంపు విషయంలో బొగ్గు యాజమాన్యాలు సానుకూలంగా స్పందించాలని కార్మికులు కోరుతున్నారు.

విద్యార్థులపై ప్రత్యే శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట



వసతిగృహాల్లోని విద్యార్థులపై నిర్వాహకులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తు మెనూ ప్రకారం భోజనం అందించాలని మంచిర్యాల జిల్లా కోఆపరేటివ్ అధికారి, మండల ప్రత్యేక అధికారి బీ.సంజీవరెడ్డి ఆదేశించారు. గురువారం మండల పర్యటనలో భాగంగా మహాత్మ జ్యోతి భా పూలే పాఠశాలను తనిఖీ చేశారు. భోజన సదుపాయాలు, డైనింగ్ హాల్ నిర్వహణ, సానిటేషన్ నిర్వహణ, పిల్లలకు ఇచ్చే ప్రాథమిక ఆరోగ్య కిట్స్, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశం నిర్వహించి భోజనం, బోధన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అదే విధంగా సంక్రాంతి సెలవులకు తల్లిదండ్రులు ప్రత్యేకంగా వచ్చి వారి ఆధార్ కార్డ్ వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసి తరువాత పిల్లలను సెలవులకు తీసుకెళ్లాలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.సరోజ, ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

పండుగకు పస్తులేనా..రాని రేషన్ బియ్యం

- సంక్రాంతి చకినాలకు నోచుకోని మండల ప్రజలు



నవతెలంగాణ-హాజీపూర్

సంక్రాంతి పండుగ అంటే చాకినాలకు పెట్టింది పేరు. ఆ చాకినాలు చేయాలంటే బియ్యం కావాలి. ఉన్న వారు బియ్యం కొనుక్కొని చేసుకుంటారు. రేషన్ మీద ఆధార పడే వారు ఈ పండుగకు చాకినాల రుచులు కరువయ్యేలా ఉంది. ఇది పోను ఈ నెల రెండవ వారం పూర్తవుతున్న కూడా ఇంకా రేషన్ బియ్యం షాపు చేరలేదు. దీంతో ఆ బియ్యం తినే పేదలకు పండుగ ముందు పస్తులుండాల్సి వస్తుంది. హాజీపూర్ మండలంలో 19 రేషన్ షాపులుండగా అందులో సగం షాప్‌లకు ఇంకా బియ్యం చేరలేదు. వేంపల్లి, ముల్కల్లలో రెండు, నమ్నూరులో రెండు, గుడిపేట్, ర్యాలీలో రెండు షాప్‌లకు ఇంకా బియ్యం చేరలేదు. ఆయా రేషన్ షాప్‌ల పరిధిలో పేద ప్రజలు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు స్పందించి సత్వరమే రేషన్ షాప్‌ల ద్వారా బియ్యం సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

టైగర్ జోన్ పేరిట ఆంక్షలు విధించడం సరికాదు

నవతెలంగాణ-జన్నారం



టైగర్ జోన్ పేరిట ఆంక్షలు విధించడం సరికాదని బీసీ జాగృతి సేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ అవసరాలను నిత్యం ఇసుకను తీసుకువస్తుండగా అటవీ శాఖ అధికారులు ట్రాక్టర్లను పట్టుకొని జరిమానాలు విధించి వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న వారు దొరకకుండా అక్రమ ఇసుక రవాణ చేస్తున్నారన్నారు. వారిని పట్టుకోకుండా గృహ అవసరాల నిమిత్తం ఇసుక తీసుకెళ్తున్న ట్రాక్టర్లను పట్టుకొని జరిమానాలు విధించడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసి గృహ నిర్మాణ అవసరాల నిమిత్తం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తహసీల్దార్ చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఏరియా జీఎం



నవతెలంగాణ-మందమర్రి

జీఎం కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఏరియా జీఎం దేవేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర క్యాలెండర్లను ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులందరికీ అందజేస్తామన్నారు. సంస్థలోని వివిధ గనులలో వినియోగిస్తున్న సాంకేతికత, ఆత్యాధునిక యంత్రాలు, సంస్థ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఉద్యోగుల సంక్షేమం మొదలగు చిత్రాలతో క్యాలెండర్‌ను రూపొందించినట్టు తెలిపారు. కార్మికులు నూతన సంవత్సరంలో మరింత ఉత్సహంతో పని చేసి సంస్థకు లాభాలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం విజయ ప్రసాద్, ఏఐటీయూసీ మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శులు సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, అక్బర్ అలీ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీవైపీఎం ఎండీ ఆసిఫ్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-జన్నారం

పొనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, వైస్ చైర్మన్ సయ్యద్ ఫసిఉల్లా, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్‌గా ఎన్నికైన రేగుంట ప్రదీప్, ఎల్లా లావణ్య లకావత్ తిరుపతి, సోనేరావులకు మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శాలువ, పూలమాలతో సత్కరించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటీమల భరత్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి మండల రైతులకు సేవ చేయాలన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బోర్లాకుంట ప్రభుదాస్, జిల్లా ఉపాధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, రాష్ట్ర నాయకులు గవ్వల శ్రీకాంత్, నాయకులు బందారి స్వామి, బెంజమెన్, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు ప్రశాంత్, నాయకులు కొందుకూరి ప్రభుదాస్,ముల్కల్లా ప్రభాకర్ జంగం రవి,దుమల్ల ప్రవీణ్, కుంబాల రాజన్న పాల్గొన్నారు.

నాటుకు ముందు

వరి నారు కొనలు తుంచివేయాలి


- భీమారం ఏఓ అత్తె సుధాకర్



నవతెలంగాణ-జైపూర్

వరి నాటు వేసే ముందు కొనలు తుంచి వేసి నాటు వేసుకోవాలని భీమారం మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ సూచించారు. ఏఈఓ అరుణ్ కుమార్‌తో కలిసి గురువారం పోలంపల్లి శివారులో నారు మళ్లను పరిశీలించారు. నారు కొసలు తుంచిన తరువాత నాటు వేసుకోవడంతో పైరులో కాండం తొలిచే పురుగు గుడ్ల సముదాయాన్ని తీసివేసినట్టు అవుతుందన్నారు. ఫలితంగా వరి పైరును ఆశించే కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా వరి పంట పొలంలో తూర్పు పడమరలుగా కాలిబాటలు తీసుకుంటే సుడి దోమ ఉధృతి కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. పాస్వర సాలబులైజింగ్ బ్యాక్టీరియా, పీఎస్‌బీ వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలంపల్లి శివారు రైతులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



నవతెలంగాణ-జన్నారం

నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంతా జిల్లా ప్రధాన కార్యదర్శి జాది దేవరాజు, కమిటీ సభ్యులు పురం శెట్టిబాపు అన్నారు. మండలం చింతగూడ పంచాయతీ పరిధిలో గల పాపమ్మ గూడలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఆ గ్రామానికి చెందిన నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే డిమాండ్ చేపట్టిన నిరసన గురువారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపమ్మ గూడ సర్వే నంబర్ 18/1లో గల 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలకు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. 20 సంవత్సరాలుగా సంబంధిత అధికారులు, కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్‌కు విన్నవించిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి రమాదేవి, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సికిందర్, గ్రామస్తులు సామల పోసవ్వ, కొడేటి మల్లేష్, కుశినెపల్లి రజిత ఉన్నారు.

జర్నలిస్టులపై తప్పుడు కేసులు సరికాదు

నవతెలంగాణ-జన్నారం

వాస్తవాలను వెలికితీస్తున్న జర్నలిస్టులను తప్పుడు కేసులు బనాయిస్తూ వేధించడం సరికాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్ అన్నారు. జన్నారం మండలంలో ఫారెస్ట్ అధికారులు తప్పుడు కేసులతో వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్నారం మండలం మహ్మదాబాద్ సమీపంలోని కడెం ఉప కాలువలో పడి ఉన్న జింక మృత కళేబరం వార్తను ప్రసారం చేసిన రిపోర్టర్ రాజేష్‌పై కక్ష్యపూరితంగా వ్యవహరించి తన క్రింది స్థాయి సిబ్బందితో తప్పుడు వార్త అంటూ అసత్య ప్రచారం చేసి ఫిర్యాదు చేయించడం గర్హనీయమన్నారు. అటవీ అధికారులు జర్నలిస్టుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చెపడాతామని హెచ్చరించారు.

లక్షెట్టిపేట : వాస్తవాలను వెలికితీస్తున్న జర్నలిస్టులను తప్పుడు కేసులు బనాయిస్తూ వేధించడం సరికాదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు హెచ్(143) మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ చెట్ల రమేష్ అన్నారు. జన్నారం మండలంలో ఫారెస్ట్ అధికారులు తప్పుడు కేసులతో వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎఫ్ఆర్ఓలో మార్పు రాకపోతే ఉన్నత అధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దేవిధంగా జర్నలిస్టుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడాతామని హెచ్చరించారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

యువత క్రీడాలో రాణించాలని కాంగ్రెస్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ అన్నారు. జైనూర్ మండలలోని మార్లవాయి గ్రామంలో గురువారం హైమన్ డారాఫ్ బెట్టి ఎలిజిబెత్ 38వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వాలీబల్, కబడ్డీ పోటీల్లో ఆయన పాల్గొన్నారు. ఆటలను తిలకించి



క్రీడాకారులకు ప్రత్యేక అభిందనాలు తెలిపారు. అంతరం పీటీ టీచర్లకు, వాలంటరీలకు టోపీల పంపిణీ చేశారు. కార్యక్రమంలో తిర్యాణి మండల అధ్యక్షులు చిత్తరి సాగర్, పెరుమండ్ల వెంకటేశం గౌడ్, ఎస్సీ సెల్ తిర్యాణి మండల అధ్యక్షులు పడగల అమర్, మాజీ సర్పంచ్ గోపాల్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బొక్కనపల్లి సాయికిరణ్, సైదాం లచ్చన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శుక్రవారం | జనవరి 10, 2025 | www.navatelangana.com

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

హైదరాబాద్‌లోని నాంపెల్లి బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తూ, నర్సాపూర్(జి) మండల కేంద్రంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ బీజేపీని రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కోవాలని, ఓటమి భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం గుండాలతో దాడులకు పాల్పడుతున్నారని, జిల్లా అధికార ప్రతినిధి నరేందర్ బర్కుంట అన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌తో పాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి బరిలో క్రీడా పాఠశాల విద్యార్థినులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ గిరిజన క్రీడా పాఠశాలలో చదువుతున్న 6 మంది విద్యార్థినులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్నారు. 8వ తరగతి చదువుతున్న ఎస్.వైష్ణవి, ఏ.శ్రీలత మహారాష్ట్రలో కోలాపూర్‌లో జరుగుతున్న జాతీయస్థాయి ఎస్జీఎఫ్ ఖోఖో, 9వ తరగతి చదువుతున్న ఆలం శైలజ జార్కండ్ రాష్టంలోని రాంచీలో జరిగే జాతీయస్థాయి ఎస్జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీలు, మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 10 నుంచి 15వ తేది వరకు జరగనున్న అండర్ 17 జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో నందిని, కవిత, సత్యభామ పాల్గొంటున్నట్టు గిరిజన క్రీడల అధికారి బండమీనారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుడిమేత జంగు తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో పాటు కోచ్‌లు విద్యాసాగర్, తిరుమల్, అరవింద్‌లను ఐటీడీఏ పీఓ కుష్బూ గుప్తా, డీడీ ఆర్.రమాదేవి, ఏసీఎంఓ ఉద్దవ్, జీసీడీఓ శకుంతల, ఏటీడీఓ చిరంజీవి, ఎస్జీఎఫ్ కార్యదర్శి వెంకటేష్, హెచ్‌డబ్ల్యూఓ సాయిబాబా, పాఠశాల అధ్యాపకులు అభినందించారు.

మాదకద్రవ్యాలతో అనేక అనర్థాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని, దీనికి యువత ఎక్కువగా ఆకర్షితులవుతున్నారని మానిసిక వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. మిషన్ పరివర్తన్ నషముక్త్ భారత్‌లో భాగంగా గురువారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు, మాస్టార్ వాలంటీర్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్టేట్ లేవల్ కోఆర్డినేటింగ్ ఏజెన్సీ ప్రాజెక్టు ఆఫీసర్ సుధాకర్, వైద్యులు శ్రీనివాస్, డ్రగ్స్ వినియోగం, అనర్థాలు, చికిత్సలు, మాన్పించడం తదితర వాటి గురించి శిక్షణ ఇచ్చారు. డ్రగ్స్ వల్ల అనర్థాల గురించి అంగన్‌వాడీలతో పాటు సీనియర్ సిటిజెన్లకు అవగాహన కల్పించామని సైక్రియాట్రిస్టు శ్రీనివాస్ తెలిపారు. డ్రగ్స్ తీసుకున్న వారిని దానికి విముక్తి కలిగించేలా రిహబిలిటేషన్ సెంటర్లు ఉన్నాయన్నారు. డ్రగ్స్ తీసుకోవాలని కోరిక ఉన్న వారికి ముందస్తుగా నివారించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజల్లో నిత్యం ఉండే అంగన్‌వాడీలు, వయోవృద్ధులు బాధ్యతగా మాదకద్రవ్యాల వినియోగం తగ్గించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి సబిత, కమ్యూనిటి ఎడ్యుకేటర్ సాయి కిరణ్, వయోవృద్ధుల సమాఖ్య అధ్యక్షుడు దేవిదాస్ దేశ్‌పాండే, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కెరమెరి

సంత్ శ్రీ సేవాలాల్ దీక్షభూమి జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని సేవాలాల్ ఉత్సహ కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడు రాథోడ్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బంజారా సంఘం నాయకులతో కలిసి దీక్ష భూమి కొత్తపల్లి జాతర మహోత్సవాలకు సంబందించిన గోడ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. గురుకృపా 46వ దినోత్సవాన్ని పురస్కరించుకొని 10 నుండి 17 వరకు దీక్ష భూమిలో ఉస్తవాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలకు బంజారా భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ దీక్షభూమి జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూపలాల్ నాయక్, రాథోడ్ రమేష్, రామవత్ నరహరిడాష్, రాథోడ్ బలిరామ్ నాయక్, తిరుపతి, బాణోత్ శివా, హక్యా నాయక్ పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, గురువారం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ర్యాలీగా తరలివచ్చి నిరసన తెలిపారు. అనంతరం ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పాలన కార్పొరేట్, ధనిక వర్గాల వారికి అనుకూలంగా ఉందని విమర్శించారు. మోదీ పాలనలో పెట్టుబడిదారులు ధనవంతుల చేతుల్లోకి దేశ సంపద వెళ్లిందని, గ్రామీణ ప్రజలు రోజుకు రెండు పూటలకు మించి ఆహారం అందని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం చేయాలని, ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించి, రోజు కూలీ రూ.600 ఇవ్వాలన్నారు. అటవీ హక్కుల చట్టం అమలుచేసి పోడు భూములకు పట్టాలివ్వాలని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కట్ల రాజన్న, జిల్లా నాయకులు రామలక్ష్మణ్, ఏఐయూకే జిల్లా నాయకులు మడావి అంకుశ్‌రావ్, జక్కుల రాజన్న, కుంచపు ఎల్లయ్య, అడ్డగట్ల శంకర్, వర్మ కుర్మ రాజన్న, భీమ్‌రావ్, మధు, సోనెరావ్, పూసం లక్ష్మణ్, కుర్మ లింగన్న, గోరే భాయ్, దేవరావ్, చందు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని దుబ్బాగూడ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుడిహత్నూర్ మండలంలోని దామన్‌గూడ గ్రామానికి చెందిన భీంరావు ఇంద్రవెల్లి మండలంలోని దుబ్బాగూడ గ్రామంలోని తమ దగ్గరి బంధువుల ఇంటికి వచ్చారు. గురువారం చిన్న పిల్లల ఉయ్యాల కోసం తాడును బిగుస్తుండగా విద్యుద్ఘాతానికి గురయ్యాడు. వెంటనే 108లో పైలెట్ ఆత్రం అశోక్ రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్టు వైద్యులు తెలిపారు.

రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో రహదారి భద్రత మాసోత్సవాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా రహదారుల భద్రతా కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి పోలీస్, రెవెన్యూ, రవాణా, రోడ్లు-భవనాలు, గ్రామీణాభివృద్ధి, గిరిజన ఇంజనీరింగ్, విద్య శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలను అధికారులు సమన్వయంతో పనిచేసే విజయవంతం చేయాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, రహదారి ప్రమాదాలపై గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు నిర్వహించి రహదారి భద్రత నియమ నిబంధనలపై ప్రచారం చేయాలన్నారు. విద్యార్థులతో ర్యాలీలు, రహదారి ప్రమాదాల నివారణపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలలలో రహదారులపై పాటించాల్సిన నియమాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో గత సంవత్సరం 239 రహదారి ప్రమాదాలు జరిగాయని,

జిల్లాలోని 45 ప్రాంతాలలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో ప్రమాదాల నివారణకు వేగ నియంత్రణ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈఈ సురేష్, జిల్లా రవాణా శాఖ అధికారి రామ్‌చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహిళలు షేక్ ఫాతిమాను ఆదర్శంగా తీసుకోవాలి



నవతెలంగాణ-వాంకిడి

మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యకు దూరంగా ఉన్న బడుగు, బలహీన వర్గాలలోని బాలికల చదువు కోసం ఫాతిమా షేక్ అవిశ్రాంతంగా కృషి చేశారని, ఇలాంటి గొప్ప వారిని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధవిహార్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సావిత్రిబాయి చేసే కార్యక్రమంలో ఎదురైన అన్ని కష్టనష్టాలను ఎదుర్కొంటూ ఇండ్లు తిరిగి నిరుపేద బాలికలను పాఠశాలలకు రప్పించడానికి శ్రమించారన్నారు. ఫాతిమా షేక్ ఆమె సోదరుడు ఉస్మాన్ కలిసి మహాత్మా పూలే దంపతులకు ఆశ్రయం కల్పించారని, తమ ఇంటిని పాఠశాలగా మార్చి పూలే దంపతుల ప్రాథమిక ప్రయత్నాలకు అండదండలు అందించారన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమాజ అధ్యక్షుడు మహాత్మా రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు దుర్గం హంసరాజ్, దుర్గం శ్యాంరావు, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షుడు కొయ్యాల మహేష్, అంబేద్కర్ సంఘం నాయకులు ఉప్రే బల్వంత, దుర్గం లాహు శ్యాంరావు, కోబ్రాగడె నారాయణ, ఉప్రే వివేక్ పాల్గొన్నారు.

పండుగ తర్వాత ఆదిలాబాద్ మండలాల్లో ప్రజావాణి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సంక్రాంతి పండుగ తరువాత జనవరి 20 నుంచి మండలాల్లో నిర్వహించే సీఎం ప్రజావాణిని అధికారులు ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా నిర్వహించి, విజయవంతం చేయాలని కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. సీఎం ప్రజావాణి జిల్లా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో సంబంధిత అధికారులకు శిక్షణా, అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీలు స్వీకరణపై తహసీల్దార్లు, గ్రీవెన్స్ రెడ్రసల్ అధికారులు, కిసాన్ మిత్ర అధికారులు, ప్రత్యేకాధికారుల శిక్షణ, అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని కార్యక్రమం నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి ప్రజావాణి పైలెట్ ప్రాజెక్టు ఆదిలాబాద్‌లో జనవరిలో ప్రారంభం కానున్న నేపథ్యంలో కీలక అంశాలపై, పబ్లిక్ హియరింగ్, ఫిర్యాదుల పరిష్కారం కొరకు గ్రీవెన్స్ రిడ్రెసెల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. రైతుబీమా, పీఎం కిసాన్, పంట రుణమాఫీ, కమ్యూనిటీ సమస్యలు విద్యుత్, తాగునీటి సమస్యలు, రెవెన్యూ, పెండింగ్ ధరణీ దరఖాస్తులు, సర్టిఫికెట్స్, సర్వేకు సంబంధించిన సమస్యలు, కల్యాణలక్ష్మి షాదిముబారక్, అటవీ హక్కుల, భూమి వారసత్వం, పంటరుణం, గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, హౌసింగ్, ప్రజాపాలన డేటా బేస్‌లో పేరు లేకపోవడం, రైతు భరోసా, రేషన్ కార్డులు, పెన్షన్ అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. 18 మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయంలో ఒక్కొక్క ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ కేంద్రంలో ఇద్దరు డేటా ఎంట్రీ ఆపరేటర్లు నియమించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రామాణిక ఆపరేటింగ్ విధాన సమయానుకూలంగా పైలెట్ అమలు చేయడం జరుగుతుందన్నారు. 30 రోజుల్లో దరఖాస్తుదారుని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ విషయంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ట్రైనీ కలెక్టర్ అభి గ్యాన్, ఆర్డీఓ వినోద్ కుమార్, ప్రజా సంఘాల నుంచి శంకర్, కొండల్, విఠల్‌రావ్, అమరేందర్, సఫర్ టీమ్, రక్షిత, కరీనా, కిసాన్ మిత్ర టీమ్, శ్రీ హర్ష రమాకాంత్, రాకేష్, వినాయక్ అండ్ టీమ్ ఉన్నారు.

మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలి



నవతెలంగాణ-ముధోల్

పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఉత్తమ ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై చర్చించి, సలహాలు, సూచనలు చేశారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, వెనుకబడుతున్నటువంటి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా వారిని ప్రోత్సహించాలని, సూచించారు. బడికిరాని విద్యార్థుల ఇండ్లను సందర్శించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిని బడికి వచ్చే విధంగా చేసి వారందరిని పదో తరగతిలో ఉత్తీర్ణులుగా కావడానికి కృషి చేయాలని అన్నారు. డీఈఓ వెంట సెక్టోరల్ అధికారి రాజేశ్వర్, లింబాద్రి, ఉపాధ్యాయులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

మండలంలోని ముజ్గి గ్రామపంచాయతీ కేంద్రంలో సీపీఐ(ఎం) నాయకత్వంలో పంచాయతీ కార్మికుల సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు డి.పోశెట్టి మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం కార్మికులకు నెలకు రూ.18 వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని అన్నారు. మల్టీ పర్పస్ విధానం పంచాయతీ కార్మికులపై పెనుభారంగా మారిందని, ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ముజ్గి గ్రామ పంచాయతీ కార్మికులు నర్సయ్య, ఆడెల్లు, పోశెట్టి, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

ఉపాధ్యాయుడు విద్యార్థులను దత్తత తీసుకొని వారు చదువుకునే వాతావరణాన్ని కల్పించాలని డీఈఓ రామారావు అన్నారు. గురువారం నర్సాపూర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈఓ రామారావు సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.

విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-రెబ్బెన

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మాజీ జడ్పీటీసీ వేమూర్ల సంతోష్ ప్యాడ్లను పంపిణీ చేశారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేసినట్టు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండల కేంద్రంలోని రుద్రాపూర్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ కే.సాగర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని షాప్ నంబర్ 2414004ను గురువారం ఆయన తనిఖీ చేశారు. షాప్‌లోని భౌతిక నిలువలు 4.20 క్వింటాళ్ల బియ్యం ఎక్కువగా ఉండడంతో డీలర్ కె.సాగర్‌ని విచారించగా తన వద్ద పని చేసే హమాలీల కోసం బియ్యం కొనుగోలు చేశానని వాంగ్మూలం ఇచ్చాడన్నారు. సదరు డీలర్‌పై 6-ఏ కేసు నమోదు చేసి, తదుపరి చర్యలకు అధికారులకు నివేదిక సమర్పించడం జరిగిందని డీటీ వివరించారు.

కళాశాలలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.చంద్రయ్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్రికలే ప్రజలు, ప్రభుత్వానికి వారధి

నవతెలంగాణ-రెబ్బెన

పత్రికలే ప్రభుత్వానికి ప్రజలకు వారధులని ఎస్సై డి.చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నవ తెలంగాణ 2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికితీయడంలో నవ తెలంగాణ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. సమాజంలో నెలకొన్న సమస్యలను పాలకుల దృష్టిలో తీసుకొచ్చేందుకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరవేరెందుకు పత్రికలు పనిచేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునీకరించిన గదిని ప్రారంభించిన జీఎం

నవతెలంగాణ-రెబ్బెన

జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఆధునీకరించిన ఫైనాన్స్ మేనేజర్ గదిని జీఎం ఎం.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయంలో పని చేసే ఉద్యోగులు విధులకు సకాలంలో హాజరవుతున్నారని అభినందించారు. కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజల కోసం విజిటర్స్ గదిని ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. విభాగాల వారీగా పనులు పెండింగ్ లేకుండా ఎప్పటిప్పుడు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కే.రాజమల్లు, ఏరియా సర్వే అధికారి చంద్రశేకర్, డీజీఎం(ఈఐడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఫైనాన్స్ మేనేజర్ ఎం.రవికుమార్, ఎస్ఈ (సివిల్) మదీనా భాష, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ సౌమ్య పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనలో భాగం కావాలి



నవతెలంగాణ-తిర్యాణి

గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలిని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. గురువారం పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలంలోని గోవేన గ్రామంలోని ఆదివాసులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలను సేవించడం ద్వారా సమాజంలోని చెడును ప్రారంభించినట్లు అవుతుందన్నారు. దీన్ని అరికట్టడానికి తల్లిదండ్రులు, పెద్దలు కృషిచేయాలని సూచించారు. దాదాపు 200 బ్లాంకెట్లను ఆదివాసి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో రెబ్బెన సీఐ బుద్దే స్వామి, తిర్యాణీ ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

12న నవోదయ మాక్ టెస్ట్ పరీక్ష

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలోని సేవాదాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈనెల 12న నవోదయ మాక్ టెస్ట్ పరీక్ష నిర్వహిస్తున్నట్టు పాఠశాల కరస్పాండెంట్ జాదవ్ ఉమాజీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి మండలంలోని ఆయా పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తల్లి దండ్రులు పోషకులు గమనించాలని కోరారు. నవోదయ పరీక్ష రాస్తున్న ఆసక్తి ఉన్న విద్యార్థులు 11వ తేదీ సాయంత్రం వరకు పాఠశాలలో పేర్లు నమోదు చేసుకోవాలని, ఇంకా ఎమైనా సందేహాలు ఉంటే ఫోన్ నెంబర్ 9490476397, 9177954842కు సంప్రదించాలని కోరారు.

సైకలాజిస్టుల డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-మంచిర్యాల

తెలంగాణ సైకలాజిస్ట్స్ అసోసియేషన్ డైరీని గురువారం కలెక్టర్ కుమార్ దీపక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో సైకలాజిస్ట్‌ల పాత్ర ప్రధానమైనదని, విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని పెంచి, ఆత్మవిశ్వాసం, జీవన నైపుణ్యాలు పెంపొందేలా జిల్లాలోని సైకలాజిస్టులు కృషి చేయాలన్నారు. జిల్లా సైకలాజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రంగు వేణుకుమార్, నారాయణ, సుమన చైతన్య, రజిత, సృజన, కవిత, నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీ అధ్యక్షుడిగా సత్రం రమేష్

నవతెలంగాణ-నస్పూర్

బీజేపీ పట్టణ అధ్యక్షులుగా సత్రం రమేష్‌ను ఎన్నికల జిల్లా ఇన్‌చార్జి బద్దం లింగారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోసారి పట్టణ అధ్యక్షులుగా నియమించినందుకు బద్దం లింగారెడ్డికి, జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో పార్టీని బలోపేతం చేస్తానని, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు.

ఫ్లెక్సీలతో అవగాహన



నవతెలంగాణ-మంచిర్యాల

రోడ్డు భద్రత వారోత్సవలలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని పలు జంక్షన్‌లలో ట్రాఫిక్ పోలీసులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. రహదారి నిబంధనలకు సంబంధించిన చిత్రాలతో వాహనదారులకు అవగాహన కలిగేలా బెల్లంపల్లి చౌరస్తా, వెంకటేశ్వర టాకీస్, ఐబీ చౌరస్తాలోని జంక్షన్‌ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పోలీసులు సూచించారు.

కేర్‌టేకర్ ఉద్యోగానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ - కాసిపేట

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ ఖాళీగా ఉన్న కేర్‌టేకర్ పోస్టు భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర స్వామి తెలిపారు. ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేస్తామన్నారు. డిగ్రీతో పాటు బీఈడీ లేదా డీఈడీ చేసిన స్థానిక మహిళలు మాత్రమే అర్హులన్నారు. 25 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదేళ్ల సడలింపు ఉంటుందన్నారు. కేర్‌టేకర్ పనిలో అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు మండల విద్యా వనరుల కేంద్రంలో 13న ధ్రువపత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

మెరుగైన ఫలితాలు సాధించేలా బోధన చేయాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-తాండూర్

కస్తూర్బా గురుకులాల్లో విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మండలంలోని కస్తూర్బా గురుకులాన్ని సందర్శించారు. వంటశాలలో కూరగాయలు నిల్వ సామాగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ చార్జీల పెంచిందన్నారు. పెంచిన చార్జీలకు అనుగుణంగా నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అదనపు తరగతులు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం జ్యోతిబాపూలే గురుకులాన్ని మాదారం సింగరేణి హైస్కూల్ లేదా సిఆర్పిఎఫ్ భవనంలోకి మార్చేందుకు సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్, ఎస్సై సౌజన్య, ఆర్ఐ ఎజాజొద్దీన్ ఉన్నారు.

గురుకుల ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఇచ్చోడ



తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశానికి అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాల పాఠశాలలో 2024-25 కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌కు సంబంధించిన ఫ్లెక్సీలను ప్రిన్సిపాల్ గోవర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ జనరల్ విద్యార్థులకు ఐదో తరగతి ప్రవేశం కోసం నిర్వహించే అర్హత పరీక్షకు ఫిబ్రవరి 1 వరకు ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశం కోసం ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదే విధంగా 6, 7, 8, 9వ తరగతులలో మిగిలిన సీట్లకు కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 1 ఫిబ్రవరి 2025 దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 23న పరీక్ష ఉంటుందన్నారు. టీజీసెట్.సీజీజీ.గావ్.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట నరసింహ పాల్గొన్నారు.

ఉపదేశాలపై పోటీ పరీక్ష నిర్వహణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రామకృష్ణ సేవ సమితి కార్యాలయంలో తెలంగాణ శ్రీ శారదా మహిళా భక్త సమ్మేళనం సందర్భంగా దివ్య జనని శారదాదేవి జీవితం, ఉపదేశాలపై పోటీ పరీక్షను నిర్వహించారు. గురువారం నిర్వహించిన పరీక్షకు సంబంధించిన ప్రశ్న ప్రతాలను జిల్లా అధ్యక్షుడు ఆరె భూమన్న, సమితి సభ్యులతో కలిసి పూజలు చేసి ఆవిష్కరించారు. అనంతరం ఆయా పాఠశాల, కళాశాలల విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు ఆరె భూమన్న మాట్లాడుతూ శారదదేవి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేవి చేసిన ఉపదేశాలు, సందేశాలను ఆచరించాలన్నారు. శారదా మహిళ భక్త సమ్మేళనం ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి కోరెడ్డి లెనిన్, సభ్యులు లంక హన్మండ్లు, ప్రశాంత్, సాయి పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని రెండవ పోలీసు బెటాలియన్ కామాండెంట్ నితికా పంత్ అన్నారు. గురువారం పోలీసు శిక్షణ పూర్తి చేసుకున్న 412 మంది కానిస్టేబుళ్లు రెండో బెటాలియన్‌లో రిపోర్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి అభినందనలు తెలిపారు. పోలీసుల విధులను వివరించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చైనా మాంజాను నిషేధించి, పర్యావరణాన్ని కాపాడుదాం

నవతెలంగాణ-సారంగాపూర్

చైనా మాంజాను నిషేధించి, పర్యావరణాన్ని కాపాడుదామని డీవైఆర్‌ఓ నజీర్ ఖాన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంక్రాంతి సెలవుల్లో విద్యార్థులు గాలి పటాలను ఎగురవేయు సమయంలో ప్రమాదకరమైన చైనా మాంజాను వినియోగించవద్దని అన్నారు. వాటి వల్ల ప్రమాదాలు జరుగుతాయని వాటి జోలికి పోకుండా సాధారణ దారాలతో గాలి పటాలను ఎగురవేయాలని సూచించారు. ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, ఎఫ్‌బీఓలు వెన్నెల, సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నర్సాపూర్(జి) ఎస్సై సాయికిరణ్ అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో చైనా మాంజా విక్రయించకుండా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించిందని అన్నారు.

12 నుండి కేజీబీవీలకు సంక్రాంతి సెలవులు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని కేజీబీవీలకు జనవరి 12 నుండి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18న విద్యాలయాలు తిరిగి పున:ప్రారంభించబడతాయని తెలిపారు. కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు గమనించి జనవరి 11న విద్యాలయాలను నిర్వహించాలని తెలిపారు.

జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య పిరికిపంద చర్య

నవతెలంగాణ-జన్నారం

జర్నలిస్టు ముకేశ్ చంద్ర హత్య పిరికిపంద చర్య అని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రభంజనం అన్నారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ వృత్తి పట్ల అంకిత భావంతో దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా కథనాలు రాసినందుకు గూండాలు హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పది సంవత్సరాల కాలంలో జర్నలిస్టులపై దాడులు అధికమయ్యాయని, ఈ పరిణామం ప్రభుత్వాల వైఫల్యమే అని పేర్కొన్నారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని తెలిపారు. జర్నలిస్టులపై దాడులు చేస్తే నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

నవతెలంగాణ-కాసిపేట

ఉపాధ్యాయులందరూ సమయ పాలన పాటించాలని ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర స్వామి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మండల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ అపార్ ఐడీ ప్రతి ఒక్క విద్యార్థి అప్డేట్ చేయాలని, అన్ని ప్రొఫైల్స్ అప్డేషన్స్ చేయాలని, మధ్యాహ్న భోజనం సంబంధించి ప్రతి రోజు అటెండెన్స్ తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో ఆప్డేట్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేష్, ధర్మారావుపేట కాంప్లెక్స్ హెచ్‌ఎం సుధాకర్ నాయక్, హెచ్‌ఎం నెన్నెల లచ్చయ్య, మండల విద్యా వనరుల సిబ్బంది, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రెసా క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్



తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెసా)2025 క్యాలెండర్‌ను గురువారం కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో తన ఛాంబర్‌లో అసోసియేషన్ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఇందులో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మధుకర్, మండలాల తహసీల్దార్లు, డిప్యూటి తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సమావేశాన్ని నిర్వహించి, నిర్మల్ జిల్లా కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎన్జీఓ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెలుమల ప్రభాకర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికలో జిల్లా అధ్యక్షుడిగా జి.కిషన్, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్, జయశ్రీ, సెక్రటరీగా బాలకృష్ణ వర్మ, జాయింట్ సెక్రటరీ శైలు, రమ్య, ట్రెజరర్‌గా యోహాన, ఈసీ సభ్యులుగా వైజ, తమీజ్, సంధ్యలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్, ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వే సర్దారుద్దీన్, శ్రీనివాస్, టీఎన్జీవోస్ కార్యదర్శి కూడాల రవికుమార్, ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మెడికల్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు సంతోష్, సర్వే అండ్ ల్యాండ్ సిబ్బంది పాల్గొన్నారు.